## క్లుప్తంగా

### ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రత్యేక పూజలు



పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే హరీశ్‌రావు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): పట్టణంలోని హరీశ్ రావునగర్‌లో గల లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గురువారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే నవగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్నారు. హరీశ్‌రావుకు ఆలయ అర్చకులు, నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు.

### తీరిన రవాణా కష్టాలు



బస్సును ప్రారంభిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

కోహెడరూరల్(హుస్నాబాద్): మండలంలోని పోరెడ్డిపల్లె ప్రజలకు రవాణా కష్టాలు తీరిపోయాయని, మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ ఆదేశాలతో గురువారం నుంచి బస్సు ప్రారంభమైందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మంద ధర్మయ్య అన్నారు. డిపో మేనేజర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బస్సును ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించారని కొనియాడారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### 'అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహించొద్దు'

బెజ్జంకి(సిద్దిపేట): ప్రజాసంక్షేమం కోసం చేపట్టే ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనుల్లో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హెచ్చరించారు. గురువారం బెజ్జంకి లక్ష్మీనర్సింహస్వామి దేవాలయాన్ని పరిశీలించారు. అనంతరం దాచారంలో నిర్వహించిన అయ్యప్పస్వామి పడిపూజలో పాల్గొన్నారు. కార్యక్రమంలో చైర్మన్ రాములు, ఏఈ నర్సయ్య, మాజీ ఎంపీపీ దామోదర్, మాజీ ఏఎంసీ చైర్మన్ పోచయ్య, రత్నాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాసరెడ్డి, కృష్ణ, శ్రీకాంత్, ప్రభాకర్, చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### గడువు పొడిగించాలి

గజ్వేల్‌రూరల్: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన దరఖాస్తు గడువును నెల రోజుల పాటు పొడిగించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బండ్లస్వామి డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. పేదలకు కావాల్సిన ఆరు గ్యారంటీలకు నిర్ణీత గడువు ప్రకటించడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతు న్నాయని పేర్కొన్నారు. ఒక్కో గ్రామ పంచాయతీకి ఒక రోజులో దరఖాస్తుల స్వీకరణ సాధ్యం కాదని.. దరఖాస్తు ప్రక్రియను నిరంతరాయంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. వృద్ధులకు రావాల్సిన పెన్షన్‌ను వెంటనే ఇవ్వాలని, పథకాలను పారదర్శకంగా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

### విద్యార్థి దశ కీలకం



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై పుష్పరాజ్

కొండపాక(గజ్వేల్): సమాజంలో గుర్తింపు కోసం విద్యార్థి దశ కీలకమని ఎస్సై పుష్పరాజ్ అన్నారు. మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి హైస్కూల్‌లో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. చదువును ఇష్టంతో స్వీకరించినప్పుడే ఉన్నత లక్ష్యాలకు చేరుకుంటారని పేర్కొన్నారు. బాల్య వివాహాలతో భవిష్యత్ అంధకారంగా మారుతుందన్నారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. యువతులు, మహిళలు ఏమైనా సమస్యలకు గురైనప్పుడు షీటీం 87126673443 నంబరుకు ఫోన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి, గజ్వేల్ షీటీం బృందం శ్రీరాములు, ఉపాధ్యాయులు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

### ముగిసిన విగ్రహ ప్రతిష్ఠ

చేర్యాల(సిద్దిపేట): మండల పరిధిలోని వీరన్నపేటలో మూడు రోజులుగా కొనసాగిన శ్రీ లక్ష్మీనర్సింహ స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం గురువారం ముగిసింది. ఈసందర్భంగా స్వామి వారిని గ్రామస్తులతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులు దర్శనం చేసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనకు విశేష స్పందన

రాష్ట్ర ప్రభుత్వం అభయహస్తం గ్యారంటీలను అమలు చేసేందుకు చేపట్టిన ప్రజాపాలన గురువారం జిల్లావ్యాప్తంగా ప్రారంభమైంది. మొదటి రోజు దరఖాస్తులు వెల్లువెత్తాయి. అధికారులు ఉచితంగా అందించినప్పటికీ పలుచోట్ల కొరత ఏర్పడింది. దీంతో కొందరు జిరాక్స్ తీసుకొని దరఖాస్తు చేశారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా కేంద్రాల వద్ద ఏర్పాట్లు చేశారు. గజ్వేల్ మండల పరిధిలోని కోమటిబండలో ఆర్డీఓ బన్సీలాల్ ప్రజాపాలన శిబిరాలను సందర్శించి స్థానిక అధికారులకు పలు సూచనలు చేశారు. వర్గల్ మండలం గౌరారంలో జిల్లా విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డి సందేశం చదివి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.



చేర్యాల: దరఖాస్తులు స్వీకరిస్తున్న జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి



దుబ్బాకటౌన్: దరఖాస్తులు స్వీకరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత, తదితరులు



హుస్నాబాద్: దరఖాస్తులను స్వీకరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత



వర్గల్: తున్కిఖాల్సాలో కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న డీఈఓ శ్రీనివాస్‌రెడ్డి



గజ్వేల్‌రూరల్: కోమటిబండలో సిబ్బందికి సూచనలు చేస్తున్న ఆర్డీఓ బన్సీలాల్



సిద్దిపేట రూరల్: బుస్సాపూర్‌లో..



సిద్దిపేట 4వ వార్డులో దరఖాస్తులతో మహిళలు

## వెల్లువెత్తిన దరఖాస్తులు

రాష్ట్ర ప్రభుత్వం గురువారం ప్రారంభించిన అభయహస్తం ప్రజాపాలన దరఖాస్తుల ప్రక్రియకు ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఎక్కువగా రేషన్‌కార్డులు, పింఛన్లు, గృహలక్ష్మి, ఇందిరమ్మ ఇల్లు పథకాలకు దరఖాస్తు చేసుకున్నారు. ఈసందర్భంగా పలువురు తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

### అద్దె చెల్లించలేకపోతున్న..



సొంత ఇల్లు లేక అద్దె ఇంటిలో ఉంటున్నా. కూలి నాలి చేసుకుంటూ బతుకు వెళ్లదీస్తున్న. కూలీ డబ్బులతో కుటుంబాన్ని పోషించడానికి అష్టకష్టాలు పడుతున్న. కిరాయి అద్దె కట్టలేక ఇబ్బంది పడుతున్న. ఇంటి కోసం గతంలో దరఖాస్తు పెట్టుకున్నా మంజూరు కాలేదు. కొత్త ప్రభుత్వమైన ఇల్లు మంజూరు చేయాలి.

– పర్కాల లక్ష్మి, 14వ వార్డు, హుస్నాబాద్

### ఆసరా కల్పించండి



నా భర్త ఇటీవల మృతిచెందాడు. కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న. ఇద్దరు పిల్లలు ఉన్నారు. వితంతువు పెన్షన్ మంజూరు చేయాలని దరఖాస్తు పెట్టుకున్న. పెన్షన్ డబ్బులు కుటుంబానికి కొంత ఆసరా అవుతాయి. అధికారులపై ఆశలు పెట్టుకున్న.

– తిప్పర్ల స్వరూప, 11వ వార్డు, హుస్నాబాద్

### చాలా రోజులుగా ఎదురుచూస్తున్న



గృహజ్యోతి, మహాలక్ష్మి, చేయూత, ఇందిరమ్మ ఇళ్ల పథకాలకు దరఖాస్తులు చేసుకున్నా. చాల రోజులుగా ఈ పథకాల కోసం ఎదురుచూస్తున్నా. ఉదయం 8 గంటలకే వెళ్లి దరఖాస్తు ఫారం తీసుకొని అక్కడే నింపి అధికారులకు అందించా. ప్రభుత్వం తనకు ఈ పథకాలు అందించి ఆదుకోవాలి.

– చేగుంట సత్తవ్వ, దుబ్బాక 17వ వార్డు

### అన్నింటికి దరఖాస్తు చేశా



ఉదయం 9 గంటకే పోయి అన్ని పథకాలకు దరఖాస్తు చేసుకున్నా. అధికారులు మంచిగా వివరించారు. ఆర్థిక సమస్యలతో కుటుంబం ఇబ్బంది పడుతున్నాం. ప్రభుత్వం ఆరు గ్యారంటీలు ప్రవేశ పెట్టడం సంతోషంగా ఉంది.

– తుడుం మల్లయ్య, దుబ్బాక

# అయోధ్య రామ అక్షింతలకు పూజలు



చిన్నకోడూరులో శ్రీరాముని అక్షింతలకు పూజలు చేస్తున్న భక్తులు

చిన్నకోడూరు(సిద్దిపేట)/బెజ్జంకి: అయోధ్య శ్రీరాముల వారి పూజిత అక్షింతలకు గురువారం చిన్నకోడూరులోని కన్యకా పరమేశ్వరీ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తిశ్రద్ధలతో శోభాయాత్ర నిర్వహించారు. గ్రామస్తులు మంగళహారతులతో శోభాయాత్రకు స్వాగతం పలికారు. ఈసందర్భంగా సామాజిక సమరసత రాష్ట్ర సంయోజక్ ధనుంజయ్ మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో ప్రతి కుటుంబానికి అయోధ్య రాముల వారి పూజిత అక్షింతలు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ జిల్లా కార్యదర్శి బుస్స నరేష్, ప్రతినిధులు అమరేంద్ర ప్రసాద్, శ్రీనివాస్, రాజు, పర్శరాములు, లింగం తదితరులు పాల్గొన్నారు. అనంతరం అక్షింతల కళశాలను బెజ్జంకి లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలోకి తీసుకెళ్లారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రాములు, డైరెక్టర్లు ఓదేలు, లింగారావు, కిషన్, పండరి, పద్మ, అశోక్, అనిల్‌రావు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని కొనియాడారు. రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యమని, అందుకు కాంగ్రెస్ శ్రేణులు సైనికులుగా పని చేయాలని పిలుపునిచ్చారు.



హుస్నాబాద్: మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు



కొమురవెల్లి: మల్లుముచ్చాలలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు



జగదేవ్‌పూర్: బీజీవెంకటాపూర్‌లో..



వర్గల్: మల్లారెడ్డిపల్లిలో..



మిరుదొడ్డి: అక్బర్‌పేటలో..

# ఏఐటీయూసీ విజయంపై హర్షం



ఏఐటీయూసీ నాయకుల విజయోత్సవ ర్యాలీ

సిద్దిపేటఅర్బన్: సింగరేణి కాలరీస్ గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీ విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఆ సంఘం ఆధ్వర్యంలో గురువారం విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్ ఆధ్వర్యంలో గాంధీ చౌక్ నుంచి పాత బస్టాండ్ మీదుగా ఇంటిగ్రేటెడ్ మార్కెట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా కార్మిక సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీ విజయం కోసం కృషి చేసిన కార్మికులకు, నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల సంక్షేమం, హక్కుల కోసం పోరాడే ఏకైక సంఘం ఏఐటీయూసీ మాత్రమే అని నాయకులు కొనియాడారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ ఉపాధ్యక్షుడు పిట్ల మల్లేశం, కర్ణాల చంద్రం, సహాయ కార్యదర్శి బెక్కంటి సంపత్, భిక్షపతి, నాయకులు ఐలయ్య, రాజు, శ్రీనివాస్, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

# 'అర్హులందరికీ అందేలా కృషి చేయాలి'

గజ్వేల్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించి అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు అర్హులందరికీ అందేలా ప్రజాప్రతినిధులు కృషి చేయాలని టీపీసీసీ అధికార ప్రతినిధి నాయిని యాదగిరి పేర్కొన్నారు. గురువారం గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ప్రజాపాలన కార్యక్రమ దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల వద్దకు వచ్చి సమస్యలు తెలుసుకోవడమే కాకుండా, ఆరుగ్యారంటీల అమలుకు ప్రభుత్వం 'ప్రజాపాలన' చేపడుతోందన్నారు. ప్రజాప్రతినిధులు పార్టీలకతీతంగా పనిచేసి పథకాలు ప్రజలకు అందేలా కృషి చేయాలని కోరారు.

## సంక్షిప్త వార్తలు

**◆ ఎస్సీ కమ్యూనిటీ హాల్ ప్రారంభం**

కొమురవెల్లి(సిద్దిపేట): మండలంలోని రసులాబాద్‌లో సర్పంచ్ స్వామి తన సొంత డబ్బులతో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ భవనాన్ని గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో వెంకటేశ్, భూపతి, వరలక్ష్మి, శ్రీనివాస్, యాదయ్య, సుదర్శన్ తదితరుల పాల్గొన్నారు.

**◆ పాఠశాలకు గేటు బహూకరణ**

కోహెడరూరల్(హుస్నాబాద్): హుస్నాబాద్ ఎమ్మెల్యేగా పొన్నం ప్రభాకర్‌గౌడ్ గెలుపొందడంతో హర్షం వ్యక్తం చేస్తూ మండలంలోని వింజపల్లి పెరకల గడ్డ పాఠశాలకు రూ.10 వేల విలువ గల గేటును కాంగ్రెస్ నాయకులు బహూకరించారు. ఈసందర్భంగా హెచ్‌ఎం రవివర్మ వారిని అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి, గుర్రాల రాజేశ్వర్‌రెడ్డి, యూత్ దూలం శ్రీనివాస్‌గౌడ్, బద్దం రాజిరెడ్డి పాల్గొన్నారు.

**◆ షూ, టై, బెల్ట్‌ల పంపిణీ**

చేర్యాల(సిద్దిపేట): మండల పరిధిలోని నాగపురి ఎస్సీ కాలనీ ఎంపీపీఎస్‌లో చదువుతున్న విద్యార్థులకు పట్టణ కేంద్రానికి చెందిన సంఘ సేవకుడు అందె అమల విజయ్‌కుమార్ దంపతులు షూ, టై బెల్టులు అందజేశారు. గురువారం హెచ్‌ఎం బాపురెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆర్థిక సహకారం అందించిన భాస్కర్‌రెడ్డి, స్నేహ, సైనికరెడ్డిని అభినందించారు. కార్యక్రమంలో కడవేర్గు స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం శ్రీనివాస్, కార్యదర్శి సందీప్, స్థానికులు కరుణాకర్, సీఆర్పీ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

**◆ క్రీడాకారులను ప్రోత్సహించాలి**

మర్కూక్(గజ్వేల్): గ్రామాల్లో క్రీడాకారులను గుర్తించి వారిని ప్రోత్సహించేలా చూడాలని సర్పంచ్ అప్పాల స్వరూప మల్లేశం తెలిపారు. గురువారం మండలంలోని పాములపర్తిలో జరుగుతున్న మండల క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గంగాపూర్– కాశిరెడ్డిపల్లి జట్ల మధ్య పోటీ నిర్వహించగా గంగాపూర్ జట్టు ఘన విజయం సాధించింది. కార్యక్రమంలో మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కృష్ణ, ప్రధాన కార్యదర్శి ఐలేని యాదవ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

**◆ విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి**

సిద్దిపేటఅర్బన్: విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి చెందిన సంఘటన సిద్దిపేట అర్బన్ మండలం నాంచార్‌పల్లిలో గురువారం జరిగింది. గ్రామానికి చెందిన బోనాల కిషన్‌కు చెందిన పాడి గేదె పొలంలో నీరు తాగడానికి వెళ్లి పక్కనే ఉన్న విద్యుత్ స్తంభానికి ఉన్న సపోర్ట్ వైర్‌కు ప్రమాదవశాత్తు తాకింది. దీంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది. బాధిత రైతును ప్రభుత్వం ఆదుకోవాలని ఎంపీటీసీ బోనాల రంగం కోరారు.

**◆ చికిత్స పొందుతూ యువకుడు మృతి**

గజ్వేల్‌రూరల్: రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ యువకుడు మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని కొల్గూరులో చోటు చేసుకుంది. గజ్వేల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన నిమ్మరాజు ఆంజనేయులు (23) ఈనెల 21వ తేదీన గౌడుగు శ్రీనివాస్‌కు చెందిన ద్విచక్ర వాహనంపై గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వైపు వెళ్తున్నాడు. ఈ క్రమంలో గజ్వేల్ నుంచి తొగుట వైపు వెళ్తున్న మరో ద్విచక్ర వాహనదారుడు కాసర్ల నర్సింలు అతివేగంగా వచ్చి ఆంజనేయులు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఆంజనేయులు తలకు తీవ్ర గాయాలు కావడంతో కుటుంబ సభ్యులు అల్వాల్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

**◆ పాత పెన్షన్ విధానం అమలు చేయాలి**

సిద్దిపేటజోన్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని జిల్లా టీఎన్జీఓ సంఘం అధ్యక్షుడు పరమేశ్వర్, కార్యదర్శి విక్రమ్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం కలకత్తాలో జరిగిన అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య సమావేశానికి తరలివెళ్లారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ఉద్యోగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

**◆ దొంగ పట్టివేత**

చేగుంట(తూప్రాన్): రాత్రి వేళల్లో బైకుల్లో పెట్రోల్‌తో పాటు బ్యాటరీలు చోరీ చేస్తున్న దొంగను స్థానికులు పట్టుకొని చితకబాదిన సంఘటన చేగుంటలో గురువారం తెల్లవారుజామున జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఇటీవల కొద్దిరోజులుగా చేగుంటలో ద్విచక్రవాహనాలతో పాటు వాటి బ్యాటరీలు, పెట్రోల్ గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేస్తున్నారు. ఈక్రమంలో గ్రామస్తులు నిఘా పెట్టగా స్టేషన్ రోడ్డులో ఓ బైక్ నుంచి పెట్రోల్ తీస్తున్న వ్యక్తిని పట్టుకు న్నారు. దొంగను చితకబాదగా తన పేరు రాకేశ్ అని, నిజామాబాద్ జిల్లా బతుకుదెరువు కోసం వచ్చినట్లు తెలిపాడు. అనంతరం పోలీసులకు అప్పగించారు.